
# ఓ దేవుడా!... నువ్వెక్కడున్నావు?



యం. కోటేశ్వరరావు

ఖరీదైన సోఫాసెట్లు, మొజాయిక్ ఫ్లోరింగ్‌తో ఆ ఎయిర్ కండిషన్డ్ రూమ్ వెలిగిపోతోంది. టేబుల్ మీది గ్లాసులో ఖరీదైన టేబుల్‌లైటు ప్రతిబింబం అందంగా ప్రతిఫలిస్తోంది. టేబుల్ మీది కాలింగ్ బెల్ మ్రోగింది రూమ్ ముందు నించుని వున్న బాయ్ వినయం వుట్టిపడేలాగా లోపలికి వెళ్లాడు.

దీనంగా, దిగులు అతనిలో గూడుకట్టుకున్నట్టు ఆ రూమ్ ముందు వరుసగా వున్న కుర్చీలలో ఒక కుర్చీలో రాజారావు కూర్చుని వున్నాడు. లోపలి నించి పిలుపుకోసం ఎదురుచూస్తూ కూర్చుని వున్నాడు. ఈ కంపెనీలో గుమాస్తాగా స్థిరపడక ముందు జీవితం గురించి ఎన్నో తీయని కలలు, అలల గాలిమేడలు కట్టుకున్నాడు. గవర్నమెంటు వుద్యోగం గగనకుసుమమని అనుభవపూర్వకంగా నేర్చుకుని ఈ కంపెనీలో గుమాస్తాగా తన కలల్ని అలల్ని కుదించుకున్నాడు.

మళ్ళ కాలింగ్ బెల్ మ్రోగింది. విసురుగా, విసుగా ఎక్కువసేపు మ్రోగింది. స్ప్రింగ్ డోర్సు లోపలికి తోసుకుంటూ ఆదుర్దాగా బాయ్ లోపలికి వెళ్ళాడు.

అంతకుముందు ఎన్నో సార్లో రకరకాల మూడ్సులో చూసిన నేమ్ బోర్డునే రాజారావు మళ్ళీ చూశాడు. ప్లాస్టిక్ లెటర్స్‌తో గోడమీద అందంగా అమర్చబడిన ఆ పేరును మళ్ళీ గొణుక్కున్నాడు. ఒకసారి భయంగా, ఇంకోసారి దీనంగా, మరోసారి ఆదుర్దాగా, ఎన్నోసార్లు గొణుక్కున్న ఆ పేరుని దీనంగా గొణుక్కున్నాడు. "ఎ. గోపాలకృష్ణయ్య".

ఒక్కో నిమిషం గడుస్తున్నకొద్దీ రాజారావులో ఆదుర్దా అధికమవుతోంది. తను ఇంతసేపటించి ఎదురుచూస్తున్నా లోపలినించి పిలుపురాదు. వచ్చిన పని ఏమవుతుందో?' గోపాలకృష్ణయ్య తనలాంటి గుమాస్తాలని పురుగుల్లా చీదరించడం ఎన్ని రకాలుగా అతనికి వీలవుతుందో అన్ని రకాలుగా చీదరించుకోవడం రాజారావుకి తెలియని విషయమేమీ కాదు. రాజారావు వున్న పరిస్థితుల్లో అంతకన్నా గత్యంతరం లేదు. ఎదుట ప్రొప్రయిటర్ని తనకు క్రిందటి నెలలోనే ఇవ్వాల్సిన బోనస్ అడగాల్సి వస్తోంది.

రాజారావులో పిరికితనం ప్రవేశించసాగింది. ఉన్న ఈ ఉద్యోగంకాస్త వూడిపోతే ... అంతే అతని అణువణువు భయంతో గజగజ లాడిపోయింది. చూస్తూ చూస్తూ తోటి మానవుడి నోట్లో అంత దారుణంగా దుమ్ముకొట్టగలరా? అతనిలోని అంతరాత్మ రాజారావువేపు సానుభూతిచూపిస్తోంది.

సుళ్ళు తిరుగుతున్న ఆలోచనల్లోంచి బాయ్ పిలుపు అతన్ని ఈ లోకంలోకి తీసుకు వచ్చింది.

మిమ్మల్ని అయ్యగారు లోపలికి రమ్మంటున్నారు ... యింత వరకు ధాటిగానే చెప్పి తర్వాత స్వరం తగ్గించి రహస్యంగా అన్నాడు.

... అయ్యగారు గుస్సామీదున్నారు. కొంచెం జాగ్రత్తగావుండండి'

రాజారావు గుండెలో రాయి పడింది. ఒక్కసారిగా వళ్ళంత ముచ్చెమటలు పట్టాయి. ఒక్కొక్క అడుగు లెక్క పెట్టుకుంటూ లోపలికి వెళ్ళాడు.

టేబుల్‌మీద హేవర్డ్స్ బ్రాంది బాటిల్ నిర్లక్ష్యంగా పడివుంది. గోపాలకృష్ణయ్య రాజారావు వంక వాడిగా చూశాడు — ఆకలితోవున్న పులి మేకపిల్లను చూసినట్లు

రాజారావు నమస్కారం చేశాడు

గోపాలకృష్ణయ్య కాళ్ళు చాపి టేబుల్ మీద పెడుతూ హాయిగా కుర్చీలో వెనక్కి వాలి ఆలకించాడు. అధికారదర్పం మూర్తీభవించినట్లు లోకంలోని ధనమదం కుప్పపోసినట్లు కుర్చీలో నిర్లక్ష్యంగా కదిలాడు ..తన అవయవాలు తనవి కానట్టు.

ఏమిటి నువ్వొచ్చిన పని?"

తాగిన గొంతు కరకుగా అడుగుతోంది.

'నా భార్యని హాస్పిటల్‌లో డెలివరీకోసం అడ్మిట్ చేశానండి కండిషన్ సీరియస్‌గావుంది. నాకివ్వాల్సిన బోనస్ ఇస్తారేమోనని వచ్చానండి"

అప్పటికే రాజారావుకి ముచ్చెమటలు పోసినయి.

'ఏం ఫామిలీ ప్లానింగ్ అబ్జర్వ్ చేయవేంలా నువ్వు?"

రాజారావు కేం సమాధానం చెప్పాలో అర్థం కావటంలేదు. ప్రమాదం ముంచుకు వస్తున్న భార్య హాస్పిటల్లో వుంది. ఈ సమయంలో కుటుంబనియంత్రణం గురించి చర్చ!

"లేదుసార్ నా రాధ కిది మొదటి కాన్పు ..'

రాజారావుకు దుఃఖం పెల్లుబుకుతోంది.

"ఆం ..అయితే ఏమిటి నువ చేది?"

"నాకు ఇవ్వాల్సిన డబ్బు యిప్పిస్తే మందులు కొనాలిసార్ "

'నువ్వడిగినప్పుడు కాదు నేను బోనస్ఇచ్చేది. నేనిచ్చినపుడు నువ్వు తీసుకోవాలి' తడబడుతూ అతని గొంతులోంచి తూలివస్తున్న మాటలోని అహంకారం రాజారావుని నిలువునా దహించివేస్తోంది.

"నువ్వు అఫ్టార్ గుమాస్తాని ... ఇట్లా వచ్చి అడగడం నీ డిసిప్లిన్ విరుద్ధం. ఈసారి ఎప్పుడూ అడక్కు! గెటవుట్." తడబడుతున్న గోపాలకృష్ణయ్య చేతులు బ్రాంది గ్లాసుకోసం టేబుల్‌ని తడుముకున్నాయి.

రాజారావులో కట్టలు తెంచుకున్న క్రోధం కన్నీటిధారగా మారింది. తీవ్రమైన అవమాన భారంతో బయటికి నడిచాడు.

అతను బయటికొచ్చాడు. క్రమ్ముకొస్తున్న చిమ్మ చీకటిని జయించలేక ఓడిపోతున్నాయి స్ట్రీట్ లైట్స్. రాజారావు కళ్ళకు హాస్పిటల్‌లో బావు ప్రయత్నం మధ్య మెరుగులాడుతున్న రాధ తప్ప ఏమీ కనిపించడంలేదు. అప్రయత్నంగా జేబు తడుముకున్నాడు. నలిగిపోయిన రెండు రూపాయలకాగితం,పావలాబిళ్ళ చేతికి తగిలినయి.

వర్షం ముంచుకొస్తోంది. చూస్తుండగా నల్లని మబ్బులు దట్టంగా కమ్ముకునేసినయి. గాలి విపరీతంగా వీస్తోంది. రిక్షావాడ్ని కేకేసి నర్సింగ్‌హోమ్ అడ్రసు చెప్పాడు రాజారావు.

ఎదురుగా వీస్తున్న ఈ దుడుగాలిలో బలహీనంగా వున్న రిక్షావాడు భారాన్ని లాగుతున్నాడు. చూస్తుండగానే చినుకులు పెద్దవిగా మారిపోయినయి.

"ఎందుకు రాధా విచారిస్తున్నావు ... ఈ పేద వాడి భార్యవైనందున కలిగిన వైద్యానికైనా నువ్వు నోచుకోలేదు."

"లేదండి... నా కోసం దాక్షిణ్యం మీరు అనుభవిస్తున్న ఆవేదనకి నేను బాధపడుతున్నాను. ఎన్ని కష్టాలకైనా మీ సాహచర్యాన్నే కోరుకుంటాను..."

"వద్దురాధా! ఈ సౌభాగ్యం ఈ ఒక్క జన్మకి చాలులే... చేసుకున్న పాపంలాగా ఎందుకిలా అన్నమన్నావు."

"మీరిట్లా అంటే నామీద ఒట్టే...నేను మీతో అసలు మాట్లాడను." అమాయకంగా బుంగమూతితో అన్నది రాధ.

అంత విషాదంలో రాధనిచూసి రాజారావు పేలవంగా నవ్వాడు.

"ఏముంది మనకు ఇప్పుడే పాపాయికి ఏం పేరు పెడదాం?"

మెరుపు మెరిసింది. మేఘం గర్జించింది. గుండెల్లో దాచుకున్న గతాన్ని వదిలి రాజారావు వర్తమానంలోకి వచ్చాడు.

వర్షపుజోరెక్కువయింది. రిక్షావాడు బలంగా త్రొక్కుతున్నాడు. నల్లని అతని శరీరంనుండి ధారగా వర్షపుబొట్లు నేల మీదకు జారుతున్నాయి.

చీకటిని చీలుస్తూ ఖండిస్తుంది ఓ మెరుపు మెరుస్తోంది.

ఇంకొంచెం త్వరగా పోనివ్వు బాబు, అక్కడి హాస్పిటల్‌లో సీరియస్‌గా వుంది." రాజారావు అతృతగా అన్నాడు.

రిక్షా స్పీడెక్కువయింది

నర్సింగ్ హోమ్ దగ్గరపడుతున్నకొద్దీ రాజారావు లోని రక్తం ఘనీభవిస్తున్నట్టుగా వుంది. గుండెను చిక్కబట్టుకుని రిక్షాదిగాడు.

"పావలానా...ఇచ్చేది ఈ వర్షంలో... జోరు వాన్లో! ఏం మారాజువయ్యా!" నిర్లక్ష్యంగా రాజారావుని రిక్షావాడు కసురుకుంటున్నాడు.

ఆ గొంతు ఎక్కడిదో విన్నట్లుగా తోచి నర్సింగ్ హోమ్ వెలుతురులో రిక్షావాడివంక రాజారావు పరీక్షగా చూశాడు.

# ఉన్నోళ్ళు.....కానోళ్ళు




"ఏవయ్యా...వీరిగాడు కదూ...ఇదిగో వీరయ్యా నా దగ్గర ఇంతకన్నా లేదురా బాబూ...నా పెళ్ళానికి ప్రమాదంగా వుందిరా నాయనా..."

కరిగిపోయి తారిపోయిన రాజారావులోని పెద్దరికానికి ఆ మాటలు పలికింది.

వీరయ్యరిక్షాని తోసుకుంటూ ముందుకు పోయాడు

* * *

దుమ్ము పడికట్టుబడిన పూరిపాకలోంచి నల్లని పొగలు మేఘాలై పోతున్నాయి. కురుస్తున్న వర్షం వాతావరణాన్ని అసహ్యంగా మార్చేస్తోంది. పైకప్పు కున్న కన్నాల్లోంచి దరిద్రుడి బ్రతుకులాగా కన్నీటిలా దారాగా వర్షపు నీరు కురుస్తోంది. మురికి గుంటలో దోమలు వచ్చి పడుతున్న పందిపిల్లలాగా,మారిపోతూ, తిరిగిపోతూ ఒక్కొక్కటి ఒకటి పడిపోతూ ... ఆ పాకనిండా జనం వున్నారు. పిల్లా ప్రేలాపనలు. కాలిదారాన ఆకారాలతో ఆ పూరి కొంత అదిరిపోతోంది.

ఆ దీనత్వానికి సాక్ష్యం చెప్పుతున్నట్లుగా వెలవెలబోతూ అవి..ఎంతో ఆనందంతో కల్లుని ముంతతో గొంతు పోస్తోంది ... అది అ...వ...డి. అ... నాలుగు చేతులతో నలిపివాళ్ళుతూన్న కల్లులో నిషా నెత్తిన... అది మాటల స్వర్గం.

కోటలకంటలు కాల్చుకొని,పొట్టలుమాడ్చుకొని అక్కడికి చేరే జనం సేద తీర్చుకుండే స్థలం ...

"ఓరేయ్! వీరాయిగా వొస్తున్నావ్రా..." అంటూ వచ్చ ప్రాగుడోడు ప్రేలాపన...

"ఏంరా నాయనా ... అలిసిపోయింది!?" ఓ గాజు కళ్ళల్లోంచి పచ్చం మాత్రమే కప్పబడ్డ వెనుకకంగుతూ ఆప్యాయత నొలికిస్తూ పరామర్శ!

"ఏహ! ఇవాల బాగుగ సరిగాలేదు... రిక్షా ఎక్కిన ఓ మారాజు పావలా కాసు పారేసిండు..."

వీరయ్య తనకు రోజూ అలవాటుగా కావలసిన మూడు ముంతలకు తగ్గ డబ్బు రాలేదన్న పరిశ్రమంతో అన్నాడు.

"అంతే ...నాయానికి చోటేది ప్రపంచకంలో! చెమటోడ్చే కష్టజీవికి చాలినంత తిండి లేదు." ఆ పాకలో ఓ మూలనించి ఒక కార్మికుని అక్కసు.

"పీనే...ఇయ్యాల రెండు ముంతలపువు... లేపిత్తాలే..."

కల్లుముంత కళ్ళముందు దాకా పయ్యారంగా నడిచివచ్చింది.

"ఈ రెండుతో...వదమూడు..." వీరాయికి సంగీతంలా వుంది ఆ గాజుల శబ్దంతో వినబడ్డ కంఠస్వరం!

"ఇన్నాసే...ఇంతలోనే నస్తావా..." మురిపెంతో ముంతను నోటికాపించుకుంటూ వీరాయ్ అన్నాడు.

సీత అలవోకగా నవ్వి మిగతా వాళ్ళ అవసరానికి కల్లుదాన దగ్గరికి వెళ్ళింది.

"ఇయ్యాల వానముసురు ఇంట్లో పెళ్ళాంముండ ఏడుస్తున్నట్టుందావి..." వీరాయ్ గొంతులోంచి కల్లు కైపు పుణుకుతుంది.

"ఏంపిరా వీరాయ్...కష్టంవచ్చేస్తుందావ్ ?"

"నిట పట...సినిమాలు వస్తావుంటే..." ఓ రసికుడు సినిమాలో సంగీతం అందుకున్నాడు.

భూతల స్వర్గం ఒక్కసారిగా నవ్వులలో మునిగి పోయింది.

* * *

నర్సింగ్ హోమ్ రాధ పరిస్థితి అయోమయంగా వుంది.

"ఐయామ్ వెరీ సారీ! మిస్టర్ రాజారావు .. ఈ పరిస్థితుల్లో నేనింతకంటే ఏం చేయలేను."

లేడీ డాక్టరు రాధ హెల్త్ కండిషన్ గురించి రాజారావుతో చెప్పింది.

'లేదు డాక్టర్! నా రాధను బ్రతికించండి... నేను నా జీవితాంతం ఋణపడి వుంటాను .. అమ్మో! రాధేనండి నా సర్వస్వము' — అదుపు తప్పి దుఃఖం పొంగుకు వస్తోంది

'మీరిట్లా అధైర్యపడితే ఎలా? నా వంతు మందులతో సాధ్యమైనంత ప్రయత్నం చేస్తున్నాను ఇప్పుడు మీమున్న పరిస్థితులలో ఇంతకంటే నేను మాత్రం ఏం చేయగలను."

రాజారావుమీది సానుభూతి, అసహాయత లేడీ డాక్టరు గొంతులో వినిపించింది.

'ఈ రెండు గంటలు దాటితే పరిస్థితి కొంచెం మెరుగుకావచ్చు...'

ఇంకో పేషెంట్ని పరామర్శ చేయడానికి ప్రక్క గదిలోకి వెళ్ళింది లేడీ డాక్టరు

"రాధ జీవితంలోని కాలం దృష్టిలో రెండు గంటలు. ఒక్క సారిగా ప్రళయంవచ్చి ఈ ప్రపంచం తల్లక్రిందులు కాదేం..."

ఏ భూకంపమో వచ్చి ఈ లోకం నాశనం కాదేం?...ఈ రెండు గంటల లోగా నా గుండె ఆగిపోతే ..దాగుండు...రాధా ..రాధా...!!"

ప్రపంచంలోని చీకటంతా ఏకమై అతన్ని చుట్టుముట్టు తున్నట్లు లోకంలోని శోకమంతా మూర్తీభవించి వికటాట్టహాసం చేస్తున్నట్లు క్షణ క్షణానికి బెదిరిపోతున్నాడు.

నిలకడలేని అతనిహృదయంవేగిరపడుతోంది ఒక్కొక్క నిమిషం అతన్నించి రాధని అంతులేని దూరానికి చేసచేసి తీసుకు పోతున్నట్లు బాధపడు తున్నారు. పొంగివస్తున్న దుఃఖం కట్టలు తెంచుకొని ధారా పాతంగా చెక్కిళ్ళమీంచి జారుతోంది.

పిచ్చివాడిలా శోచనీయస్థితిలో నిద్రలో నడుస్తున్న వాడిలా నర్సింగ్‌హోమ్ గేటుదగ్గరికి వచ్చాడు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షపు జోరు ఏమాత్రం తగలేదు...ఉరుములు...మెరుపులు ..

తడుస్తున్నానన్న ధ్యాస లేకుండా, స్థాణువులా కొయ్యబారిన శిలలా రాజారావు గేటుదగ్గర నిలబడిపోయాడు

స్ట్రీట్ లాంప్ వర్షపు ధారల్లో క్రీనీడలను పరుస్తోంది.

"చందమామ మబ్బేసుక్కుపోయే...
ముందుగా కబురెందుకోయ్..."

క్రిందకు పడుతూ లేస్తూ, తాగిన మత్తులో వచ్చిన వీరయ్య లైటు స్తంభానికి గుద్దుకొని క్రింద పడ్డాడు.

"ఛీ! నాయాల...ఎన్నిసార్లు చెప్పాను... పీకవద్దని...కొంపకొస్తే చాలు...దరిద్రపు గొట్టు ముండ ..ఏడుస్తుందావెందుకే...?"

మైకంలో కాలితో స్తంభాన్ని తన్నాడు. ఆ తోపుతో మళ్ళీ క్రిందపడ్డాడు.

వర్షం నిర్లక్ష్యంగా రాజారావు మీద కురుస్తున్నట్లే వీరాయిగాడిమీద కూడా కురుస్తోంది.

ఆరిపోయిన కుంపటిలాంటి ఓ ముసిల్ది ... వణుకుతున్న చేతులతో, ఓపికలేక తడబడుతున్న అడుగులతో, చేతి మురికెక్క ఆకారంగా, నీరసంగా పడుతూ నడిచిపోతోంది

అరుస్తూ ఓ కుంటి కుక్కపిల్ల వెంబడిస్తోంది

ఆ ముసిలామెమీద రాజారావుమీద కురుస్తున్నట్లే ప్రియంగా వర్షం కురుస్తోంది

రాజారావు మస్తిష్కంలో మెరుపు మెరిసినట్లు. అంతలో రోడ్డు కూడలిలో వెచ్చటి ఎయిర్ కండిషన్డ్ రూములో బ్రాంది బాటిల్స్ మధ్య మత్తుగా పడివున్న గోపాలకృష్ణయ్య గుర్తు వచ్చాడు కసి పెరిగిపోయింది. పెదవులను చేసైనె కోపం వేసుకుపోయింది.

ఎక్కడో గుండెలదిరేట్లు పిడుగు పడింది

"రాధా! నేను అంతా మారిపోయాను రాధా"

పిచ్చిగా లోపలికి పరిగెత్తాడు రాజారావు. విచారవదనంతో లోపలినించి వస్తున్న లేడీడాక్టరు ముఖం రాజారావుకు చెప్తోంది — రాధకేం జరిగిందో

లేడీడాక్టరు రాజారావునిచూసి తలవంచుకుంది.

"రాధా...!!"

ఆ కేక ......

సుడిగుండంలో మునిగిపోతున్న అసహాయుని కేకలాంటి కేక ...

ఏ లోకంలోవున్నా రాధకి వినిపించి తీరుతుంది

రాధ బెడ్ పక్కన నిన్నటిదాకా కళాకాంతులీను తున్న వెంకటేశ్వరస్వామి బొమ్మ, కళావిహీనంగా వట్టి మట్టిబొమ్మగా రాజారావుకు కనిపించింది.

'ఓ ..దేవుడా...నువ్వెక్కడున్నావు?"

రాజారావు రాధమీదపడి భోరున ఏడుస్తున్నాడు.

• • •

ఈ కథ ఇంతటితో ఆగిపోతుంది కాని రాజారావు జీవితం, వీరాయిగాడి జీవితం ఆగిపోదు. అవి అలానే ముందుకు సాగిపోతాయ్.

పదిలంగా దాచుకున్న స్మృతులతో రాజారావు ఇంటిలోని శిథిలమైన జీవితంలో —

క్షణక్షణానికి పతనమైపోతూ వీరాయిగాడు త్రాగుతూన్న కల్లుముంతలో —

గోపాల కృష్ణయ్య పుచ్చుకునే బ్రాంది బాటిల్స్‌లో —

రాధను అనుకుని [illegible] దున్నారా??

★

# డెమాక్రసీ డెమనోక్రసీ

తెలుగు భూమిలో పరిపాలన
పేరుకి డెమాక్రసీ—
నిజానికి జరుగుతున్నది డెమనోక్రసీ
కాకుంటే ఆటోక్రసీ

• • •

ఆనాటి రాజుల యుద్ధాలకు కారణం
రాజ్యదాహం
ఈనాటి నాయకుల విరోధానికి కారణం
పదవీ వ్యామోహం,
ఒకే రక్తంలో
పుట్టి తెల్లకణాల పోట్లాట
అన్నదమ్ములమధ్య ఎడతెగని కొట్లాట
యిదంతా "బడానాయకు"లాడే
సరదా చీట్లాట
ఒకనాయకుణ్ణి గద్దెదింప గలిగానని
ఒకనాయకునికి తృప్తి
గద్దెదిగేముందు ఆ నాయకుని శ్రీకృష్ణ
జన్మస్థానానికి పంపానని
యినాయకునికి సంతృప్తి
ఈ తృప్తి – సంతృప్తుల మధ్యనలిగాయి
విద్యార్థుల లేత మనసులు
పట్టించారు తెగులు

నాలుకోట్ల తెలుగులకు

• • •

"మా తెలుగుతల్లికీ మల్లెపూదండ,
మా కన్న తల్లికీ మంగళారతులు"
యిదేదో అరిగిపోయిన పాతరికార్డు!
ఈనాడు దండగూర్చి సమర్పించేది
పోలీసుకాల్పులలో వరిగిన నీ తెలుగు
కొడుకుల గుండెలతో
నీకు మంగళారతినిచ్చేది
గృహదహనాలు బస్సుదహనాల
మంటలతో
మంగళంపాడేది పెగలని తెలుగులనాలుకతో

• • • •

ఈ గాంధీశతజయంతి సంవత్సరంలో
తెలుగుతల్లీ!
యివేనమ్మా నీకిచ్చే నీరాజనాలు

• • •

మహా యుద్ధానంతరం అశోకుడు
బౌద్ధుడైనాడు
యింత మారణహోమం తరువాత
మన నాయకులు గాంధేయులవడానికి
గాంధీయే ఎత్తాలేమో మరోజన్మ!

—ప్రభు